ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 102-L (NS)**
**Code No. : 102-L (NS)**

# ಡಿ.ಇಡಿ. ಪ್ರಥಮ ವರ್ಷ
# D.Ed. FIRST YEAR

ಶಿಕ್ಷಣ
**EDUCATION**

# ಮೂಲ ಪರಿಕಲ್ಪನೆಗಳ ಪರಿಚಯ
# INTRODUCTION TO BASIC CONCEPTS

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)
(Telugu Versions)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**
**(New Syllabus)**

ದಿನಾಂಕ : 13. 12. 2018 ]
Date : 13. 12. 2018 ]
ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమెనది. ఏదేని సరెన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. "విద్య అనగా అనుభవాల నిరంతర పునర్ నిర్మాణము (పునర్రచన) ప్రక్రియల మార్గంలో సాగును" అనితెలిపినవారు

   (A) మహాత్మ గాంధీజి (B) స్వామి వివేకానందుడు

   (C) జాన్ డ్యూయి (D) ఆర్.ఎస్. పీటర్స్

2. "ప్రతి శిశువు విభిన్న మెనది" అనెడి పరికల్పన ఇది

   (A) ఇతరులు (B) లెక్కకు మించిన

   (C) అన్యోన్యము (D) అనన్యము

3. వ్యక్తిగత సామాజీకరణము అనగా
   (A) సామాజిక పరివర్తన కలిగించడం
   (B) పాఠ్యాంశాలలో సామాజీకరణం గొలిపే అంశాలను చేర్చడం
   (C) సమాజంలో ఆచరణలు, విధివిధానాలు, సంప్రదాయాలను వీక్షించుడం
   (D) జైవిక జీవిని సామాజిక వ్యక్తిగా మార్చడం

4. వయస్కుల ముంగిలి (ప్రారంభం) అనునది మానవ జీవితకాలపు ఈ దశయొక్క లక్షణం
   (A) శిశుదశ (B) బాల్యావస్థ
   (C) యౌవన దశ (D) వృద్ధాప్యం

5. అభ్యసనం కలిగేది
   I. వినికిడి వలన
   II. వీక్షించడం వలన
   III. పఠనం మరియు రాత వలన
   IV. స్పర్శించడం వలన
   (A) I మరియు II (B) III మరియు IV
   (C) I, II మరియు III (D) I, II, III మరియు IV

6. విమర్శనాత్మక వివేకం యొక్క లక్షణాంలో ఈ కింది వాటిలో ఏ ఒకటి సరైన లక్షణం కాదు
   (A) సందర్భాలకు పొందిక ఆగుట (B) అమూర్తముగా ఆలోచించుట
   (C) వివరాలను స్మరించుకొనుట (D) భాషా సామర్థ్యాన్ని కలిగివుండుట

7. "ఉపాధ్యాయులు తరగతికి వెళ్ళడానికి మునుపు, వాటిల్లో మాట్లాడటం ప్రారంభించి, తరువాత లోనికి వెళ్తారు." ఉపాధ్యాయుల ఉద్దేశం ఈ కింది దోషంగల పిల్లలకు ఉపయోగపడుటయే
   (A) దృష్టి దోషం (B) శ్రవణ దోషం
   (C) వాక్ దోషం (D) డిస్లెక్సియా

8. "విద్య ఉమ్మడి జాబితాలో గలదు" అనగా
   (A) విద్య స్థానిక ప్రభుత్వపు చట్టానికి లోబడివుంది
   (B) విద్య రాష్ట్ర ప్రభుత్వపు చట్టానికి లోబడివుంద
   (C) విద్య కేంద్ర ప్రభుత్వపు చట్టానికి లోబడివుంది
   (D) విద్య కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలకు లోబడివుంది

9. దిననిత్యపు తరగతి బోధనాభ్యస ప్రక్రియలో ఉపాధ్యాయులు ఉపయోగించెడి మూల్యాంకన పరీక్ష ఇది
   (A) సాధనా పరీక్ష
   (B) నిర్మాణాత్మక మూల్యాంకన పరీక్ష
   (C) సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్ష
   (D) నిర్ధారక పరీక్ష

10. జాతీయ విద్యా విధానం 1986 మరియు పరిష్కృతం 1992 విద్యా విధానాల ప్రకారం ప్రాథమిక విద్యలో ప్రాముఖ్యత నివ్వబడిన పర్యాప్తములేవి ( Domains )
    I. 6 నుండి 14 సం|| లోపు పిల్లలందరికి సార్వత్రిక నమోదు కార్యక్రమం.
    II. బడిలో చేరిన పిల్లలందర్ని పాఠశాలల్లో ఉండేటట్లు చూసుకోవడం.
    III. బడిలో యోగా విద్య నేర్పడం.
    IV. పిల్లలందరూ తప్పక సాధించాల్సిన అభ్యసనా స్థాయిలను చేరడానికి, నాణ్యమైన విద్యను పెంపొందించడం.

(A) I, II మరియు IV (B) I, II మరియు III
(C) II, III మరియు IV (D) I, II, III మరియు IV

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. యౌవన దశలో కలిపించెడి సామాజిక వికాసాన్ని సంక్షిప్తంగా వివరించండి.
12. వెగాస్కిగారి జోన్ ఆఫ్ ప్రాక్సిమల్ డెవలంప్‌మెంట్ ( ZPD ) ని వివరించండి.
13. "ఒక కుటుంబంలోని అబ్బాయి మరియు అమ్మాయి విద్యావిహారయాత్రకు వెళ్ళాలనుకుంటారు. కాని తల్లిదండ్రులు కేవలం అబ్బాయిని మాత్రం పంపుతారు." ఈ సన్నివేశంలో మీరు గమనించిన అంశాలేమిటి ? మీ సలహాలేమిటి ? తెల్పండి.
14. అభ్యసన యొక్క నాలుగు లక్షణాలను వివరించండి.
15. కలుపుగోలు / సమన్వయ తరగతిలోని మీ విద్యార్థులతో నిర్మాణాత్మక సంబంధాలను మీరెలా నిర్మించుకోగలరో స్పష్టంచేయండి.
16. రిజర్వేషన్ పాలసియొక్క ఏవేని రెండు ప్రయోజనాలను వివరించండి.
17. సర్వశిక్షణ అభియాన యొక్క ఏవేని నాలుగు ఉద్దేశాలను పట్టీ చేయండి.
18. అతి వివేకవంతమైన పిల్లల్ని గుర్తించడానికి మీరు ఉపయోగించెడి కార్యతంత్రాలను వివరించండి.

## భాగము - III

కింది వాటిలో ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం" కోసం ఒక ఉపాధ్యాయుడ్ని ఎంపిక చేయడానికి మీరు ఎటువంటి కొలమానాలను అనుసరిస్తారు ?

*లేదా*

"బడి మరియు సముదాయాలు ఒకే నాణ్యపు రెండు ముఖాలు" ఈ నిర్వచనంలో బడి మరియు సముదాయాల పరస్పర అన్యోన్యమైన సంబంధాన్ని సమర్థించండి.

20. వ్యక్తిని సామాజీకరణం చేయడంలో కుటుంబం మరియు పాఠశాలల పాత్రను వివరించండి.

*లేదా*

అభ్యసనను అనుకూలించడంలో కలుపుగోలు విధానం, సాంప్రదాయిక విధానంకంటె ఎలా భిన్న మైనదో విషదీకరించండి.

21. “సదృఢమై పాఠశాల అభివృద్ధి మరియు నిర్వహణా సమితిచే శక్తివంతమైన పాఠశాల నిర్మాణం సాధ్యం.” మీ బోధనా తర్ఫీదు కాలంలోని మీ అనుభవంతో ఈ నిర్వచనాన్ని సమర్థించుకోండి.

*లేదా*

“నేటి కాలంలో సమూహ మాధ్యమం ఒక శక్తివంతమైన సామాజిక సంస్థ” విశ్లేషించి రాయండి.

22. బాల్యావస్థలోగల ఏవేని ఐదు సమాజ లక్షణాలను వివరించండి.

*లేదా*

వ్యక్తిత్వపు వికసన యొక్క వివిధ పార్శ్వాలలో క్రీడ యొక్క ప్రయోజనాలను వివరించండి.

23. మీరె ఎంచుకున్న అభ్యసనానికి 5E ల ద్వారా అభ్యసనను ఎలా అనుకూలింపచేయగలరో తెల్పండి.

*లేదా*

మీ బోధన సాధనా కాలపు అనుభవం ఆధారంగా నిర్మాణాత్మక బోధనకుగల తరగతి అడ్డంకులను రాయండి.

24. ఉపాధ్యాయ కేంద్రిత బోధనకంటె సమవయస్కుల అభ్యసన మరింత పరిణామకారి కావడం వలన, బహువర్గ బోధన మరింత అపేక్షణీయం అనుటను సమర్థించుకోండి.

*లేదా*

బహువర్గ బోధనా తరగతి నిర్వహణ సమయంలో ఎదురుగు సవాళ్ళను కారణీకరించండి.

25. కలుపుగోలు తరగతి పాఠ్యాంశ ప్రణాళిక రూపకల్పన తత్వాల ఆధారంగా, మీ తరగతి బోధనాభ్యసన ప్రక్రియకు సంబంధించినట్లు కూర్చదగు అంశాలను గురించి వివరించండి.

*లేదా*

మీ తరగతిని వైవిధ్యభరితమైన ఒక సంపన్మూలంగా సృష్టించడానికి, మీ కార్యతంత్రాలను సిద్ధాంతపరంగా వివరించండి.

26. ప్రస్తుత పాఠశాల సన్నివేశంలో కలుపుగోలు తరగతిని సృష్టించడానికి గల మనోభావాత్మక అడ్డంకులను విశ్లేషించండి.

*లేదా*

వైకల్యముగల వ్యక్తి అనగా ఎవరు ? కలుపుగోలు తరగతిలో వైకల్యముగల శిశువుకు సమాన విద్యావకావశాలను కల్పించుటలో ఉపాధ్యాయుడిగా మీ కార్య ప్రణాళికను వివరించండి.